



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 21 ఫిబ్రవరి 2026


## అక్రమ నిర్మాణాల పేరుతో ....

# వసూళ్ల పర్వం?

### హామీలు ఇచ్చిన నేతలే నిబంధనలకు తూట్లు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

మండల పరిధిలో అభివృద్ధి చెందుతున్న గ్రామపంచాయతీల్లో అక్రమ నిర్మాణాల వ్యవహారం మళ్లీ చర్చనీయాంశమైంది. గత ఎన్నికల్లో "అక్రమ నిర్మాణాలు అడ్డుకుంటాం" అంటూ హామీలు ఇచ్చిన పలువురు నాయకులే ప్రస్తుతం అనుమతులను మించి నిర్మించిన భవనాలపై వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

***నోటీసుల బెదిరింపులు అంతర్గత లావాదేవీలు?***

ఎన్నికల తర్వాత ప్రజా ప్రతినిధులుగా బాధ్యతలు చేపట్టిన కొందరు, గతంలో నిర్మించిన భవనాలపై నోటీసులు జారీ చేసి

మిగతా 2 లో..

## భక్తుల భక్తి వెల్లువ

# హుండీ ఆదాయం గణన

భక్తుల సమర్పణలతో దేవాలయానికి బలమైన ఆదాయం

హుండీ, దర్శనం టికెట్లు, టెండర్లతో రూ.80,92,132 సమీకరణ



**అమీన్పూర్ మేజర్ న్యూస్**

అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలోని బీరంగూడ గుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్

మిగతా 2 లో..

## కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినీయుల అస్వస్థత



5లో..

## విజయవంతంగా ముగిసిన జాతీయ సదస్సు



## ఘనంగా బండ్ల ఊరేగింపు

వైభవంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం..



**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని గురుపాద గుట్ట భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం చుట్టూ శుక్రవారం సాయంత్రం ఘనంగా బండ్ల ఊరేగింపు నిర్వహించారు. పెద్ద శంకరంపేట తో పాటు పలు గ్రామాల నుండి భక్తులు ఎద్దుల బండ్లను రంగురంగుల చీరలతో రవికలతో మామిడి. వేప ఆకులతో. కాషాయ ధ్వజాలతో అందంగా

మిగతా 2 లో..

## సంగారెడ్డి మున్సిపల్ అభివృద్ధికి..

# నేను అండగా ఉంటా

తనను కలిసిన సంగారెడ్డి మున్సిపల్ నూతన పాలకవర్గంతో కలెక్టర్ పి.ప్రావీణ్య హామీ

టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి తో కలిసి కలెక్టర్ ను కలిసిన సంగారెడ్డి నూతన పాలకవర్గ సభ్యులు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఈరోజు శుక్రవారం సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈరోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఆమెను కలిసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్, కౌన్సిలర్లకు ఆమె అభినందనలు తెలియజేశారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల ఇచ్చిన మాట మేరకు సంగారెడ్డి మున్ని పాలిటీలో

మిగతా 2 లో..

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన..మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మున్సిపల్ చైర్మన్.లావణ్య నాగరాజు

8లో..

### అక్రమ నిర్మాణాల పేరుతో ....

# వసూళ్ల పర్వం?

(మొదటి పేజీ తరువాయి..)

భయాందోళనలకు గురి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. "నిబంధనలకు మించి నిర్మించారుడ కూల్చివేస్తాం" అంటూ హెచ్చరిస్తూ, తమను సంప్రదిస్తే వదిలేస్తామని అంతర్గతంగా సూచనలు ఇస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రియల్ ఎస్టేట్, వ్యాపార సముదాయాలపై లక్ష్యసాధన?

కొన్ని గ్రామపంచాయతీల పరిధిలో రియల్ ఎస్టేట్ పెట్టుబడిదారులు, వ్యాపార సముదాయాలు, ఫామ్ హౌస్‌లలో పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టిన విషయం తెలిసిందే. గతంలో అనుమతులు పొందిన నిర్మాణాలపైనా మళ్లీ తనిఖీలు నిర్వహిస్తూ నోటీసులు జారీ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అధికారికంగా అక్రమాలపై కఠిన చర్యలు

తీసుకుంటామని ప్రకటిస్తూ, అంతర్గతంగా లావాదేవీలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చకు దారితీస్తున్నాయి. కొందరికి అనుకూలంగా వ్యవహరిస్తూ, సహకరించిన వారికి మినహాయింపులు ఇస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పారదర్శకతకు ప్రజల డిమాండ్

అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టిన వారికి ఇబ్బందులు కలగకుండా, అనుమతులు లేని నిర్మాణాలపై మాత్రం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పారదర్శకంగా వ్యవహరించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా అక్రమాలకు తావు లేకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

### సంగారెడ్డి మున్సిపల్ అభివృద్ధికి..

# నేను అండగా ఉంటా

(మొదటి పేజీ తరువాయి..)

అభివృద్ధి కార్యక్రమాలకు మేం కట్టుబడి ఉన్నామని వారు కలెక్టర్ కు వివరించారు. టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల సూచనల మేరకు సంగారెడ్డి మున్సిపల్ సమగ్ర అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని వారు కలెక్టరుకు వివరించారు. మెరుగైన పారిశుద్ధం, ఇంటింటికి స్వచమైన తాగునీరు, ప్రతి గల్లీలో సిసి రోడ్లు, ఇలా అన్ని సదుపాయాలు కల్పిస్తామని వాళ్ళు వివరించారు. సంగారెడ్డి మున్సిపల్ పాలకవర్గంలో యువతీ యువకులు ఎక్కువగా ఉన్నారని, ఇది మున్సిపాలిటీకి చాలా ప్రయోజనం చేకూర్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించాలని పాలకవర్గానికి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ షఫీ హాఫిజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంగుల రవి, కూన సంతోశ్, కౌన్సిలర్లు శ్రీకాంత్, ప్రశాంత్ రెడ్డి, రవి నాయక్, గుర్రం ఝాన్సీ, మోతే శ్యామ్, వీణ తదితరులు పాల్గొన్నారు.



## వీరాంజనేయ స్వామి ఆలయానికి ప్రధాన ప్రవేశ ద్వారం ఏర్పాటు.

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

హనుమాన్ నగర్ లోని వీరాంజనేయ స్వామి ఆలయానికి ప్రవేశ ద్వారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ ప్రవేశ ద్వారానికి అర్చకులచే వేద మంత్రాలతో, పూజల నిర్వహించి ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## అస్వస్థకు గురి అయిన కేజీబీవీ విద్యార్థినీయులకు పరామర్శించిన ప్రజా ప్రతినిధులు

**రేగోడు మేజర్ న్యూస్:**

కేజీబీవీ బాలికల విద్యాలయంలో అస్వస్థకు గురైన విద్యార్థినియులకు రేగోడు లోని పాఠశాలలో పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం పాఠశాలను సందర్శించి విద్యార్థినీయుల పరిస్థితిని వైద్యులకు, పాఠశాల సిబ్బందికి, అడిగి తెలుసుకోవడం జరిగిందని, విద్యార్థినీయుల పరిస్థితి నిలకడగానే ఉందని పిసిసి సభ్యులు మున్నూరు కిషన్ తెలిపారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మాజీఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశానుసారం, విద్యార్థినీయుల పరిస్థితిని పాఠశాలను సందర్శించి ప్రత్యేక అధికారిని స్వయం ప్రభ, విద్యార్థినిలకు అడిగి తెలుసుకున్నట్లు సోషల్ మీడియా లో పేర్కొన్నారు.



## భక్తుల భక్తి వెల్లువ హుండీ ఆదాయం గణన

(మొదటి పేజీ తరువాయి..)



యాదవ్, ఈవో శశిధర్ గుప్తా, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు సమక్షంలో లెక్కింపు ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా ఈవో శశిధర్ గుప్తా, ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించామని తెలిపారు. బీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దర్శన భాగ్యం కోసం వేలాది మంది భక్తులు తరలివచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారని ఆయన పేర్కొన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని, తెలిపారు. దర్శన ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలు పటిష్టంగా నిర్వహించామని తెలిపారు. అన్నదాన కార్యక్రమాలు కూడా విస్తృతంగా నిర్వహించామని చెప్పారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు శాఖకుసీపీ, మరియు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరా అందించిన విద్యుత్ శాఖ అధికారులకు, జీహెచ్ఎంసీ మరియు రెవెన్యూ విభాగ అధికారులకు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా బండ్ల ఊరేగింపు



(మొదటి పేజీ తరువాయి..)

అలంకరించి భాజా భజంత్రీలతో డప్పు చప్పుళ్ళ మధ్య యువకులు నృత్యాలు చేస్తూ ఘనంగా బండ్ల ఊరేగింపు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం భాజా భజంత్రీల మధ్య వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద శంకరంపేట తో పాటు పరిసర గ్రామాల ప్రాంత ప్రజలతో పాటు రేగోడు అల్లాదుర్గం తదితర మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో బండ్ల ఊరేగింపులో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు. ఆలయ కమిటీ బాధ్యులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో మహిళలు భక్తులు ప్రజలు పాల్గొన్నారు. పెద్దశంకరంపేట అల్లాదుర్గం ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి శంకర్ ఏఎస్ఐ లు చంద్రమోహన్ సంగమేశ్వర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు...



# పడమటి అనంత్ రెడ్డి ప్రజాసేవకు నిలువెత్తు నిదర్శనం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

మండల పరిధిలోని గుంతపల్లి గ్రామానికి చెందిన యువకుడు, ప్రజాసేవకుడు పడమటి అనంత్ రెడ్డి అలుపెరగని సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందుతున్నారు. గత 12 సంవత్సరాలుగా గ్రామంతో పాటు మండల వ్యాప్తంగా సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వారం రోజుల్లోనే లక్షా ఇరవై ఐదు వేల సాయం గుంతపల్లి గ్రామంలోని ఆడపిల్లల ఇద్దరి పెళ్లిళ్లకు రూ.75 వేల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబాలకు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన ఓ యువకుడు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా రూ.50 వేల ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

**చేతి కర్రలతో ప్రారంభమైన సేవా ప్రయాణం**

12 సంవత్సరాల క్రితం చిన్న స్థాయిలో ప్రారంభమైన ఆయన సేవా ప్రయాణం నేడు నిర్విరామంగా కొనసాగుతోంది. వ్యాపారవేత్తగా కాకుండా, ప్రజాసేవనే పరమావధిగా భావిస్తూ తనకున్న దాంట్లో పరులకు సాయం చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

**దానగుణానికి నిలువెత్తు సాక్ష్యం**

సొంత డబ్బులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆయన ఉదార స్వభావానికి నిదర్శనం. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలుస్తూ గ్రామంలోనే కాక మండల వ్యాప్తంగా మంచి పేరు సంపాదించుకున్నారు

**సేవే తన ధ్యేయం ప్రజలే తన బలంల**

పడమటి అనంత్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్,

## రాయికోడ్ మండలం అధ్యక్షుడిగా దొండే ప్రకాష్ నియామకం



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ ప్రాంతీయ కార్యాలయం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహతాబ్ రాయ్,ఇండియా ఇన్చార్జి , బి సర్వేందర్, వారి ఆదేశానుసారంగా గురువారం నాడు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ డివిజన్ అధ్యక్షులు నర్సింలు ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీమ్ సమావేశం నిర్వహించి నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ రాయికోడ్ మండలం అధ్యక్షుడిగా దొండే ప్రకాష్ కు నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం తెలిపారు,వారు మట్లాడుతూ దొండే ప్రకాష్ గతంలో పలు సంఘాలలో పనిచేస్తూ ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించుటకు తన వంతు కృషి చేయడం జరిగిందని అందుకోసం సమాజ సేవకు మరింత కృషి చేసేందుకు, మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన కొరకు మండలం లో పూర్తి స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి మెంబర్ షిప్ పెంచడానికి రాయికోడ్ మండలం అధ్యక్షుడిగా దొండే ప్రకాష్ ను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.తనపై నమ్మకముతో ఎంపిక చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీమ్, కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు దొండ ప్రకాష్ తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ గౌస్ చిస్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి మైనో దిన్ ఖురేషి, డివిజన్ అధ్యక్షుడు ఎస్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మండలంలోని ఎల్లారం ,నిజాంపూర్, వెల్టూర్ గ్రామాల్లో ఇందిరమ్మ గృహాలకు టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి భూమి పూజ, నూతన గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేపిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి సదాశివపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు చాట్ల సిద్ధన్న, సదాశివపేట సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్,వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవనము నిర్మాణం కొరకు భూమి పూజ.



**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మేడికుంద గ్రామంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారి ఆదేశాల ప్రకారం ప్రభుత్వం రూ. 10,00000/- లతో మహిళా సమాఖ్య భవనం మంజూరు చేశారు. శుక్రవారం నాడు గ్రామ సర్పంచు చంద్రకళ ,కచూరావు గ్రామ సమైఖ్య అధ్యక్షురాలు టి పుష్పలత ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈయొక్క కార్యక్రమంలో వార్డ్ సభ్యులు విష్ణురావు, పోచయ్య సురేష్, మరియు పాపయ్య , హరిబాబారావు, మాణిక్ రావు, అనిల్, డీలర్ బేతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ నగర్ కాలనీ అభివృద్ధికి సహకరించండి....

**ఎమ్మెల్యేని కలిసిన కాలనీ కమిటీ సభ్యులు**



**రామచంద్రాపురం**

రామచంద్రాపురం డివిజన్లోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ అధ్యక్షులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో నూతన కాలనీ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రామచంద్రా రెడ్డి నగర్ కాలనీ అభివృద్ధికి నూతన కమిటీ అందర్నీ కలుపుకొని ముందుకు పోవాలని తెలిపారు. కాలనీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ను కాలనీ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, విట్టల్ రెడ్డి, వీరారెడ్డి, మల్లారెడ్డి, సంతోష్ రెడ్డి, గోపాలకృష్ణ, శ్యామ్, భాస్కర్ రెడ్డి, సంజీవరెడ్డి, యాదయ్య, రామకృష్ణారెడ్డి, అంజిరెడ్డి, వికాస్ తదితరులు పాల్గొన్నారు.





# మత్తు మాఫియా పై ఉక్కు పాదం.... ఓపిఎం భారీగా పట్టివేత...

**ఎస్ఓటి మెరుపు దాడి... మత్తు పదార్థం సీజ్...**
**కేసులో ముగ్గురు అరెస్ట్... దర్యాప్తు వేగం...**
**2.7 కిలోల ఓ పి ఎం మత్తు పదార్థం స్వాధీనం...**
**రహస్య సమాచారంతో దాడి.....14 లక్షల ఓపియం సీజ్....**

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాత్రి ఎస్ఓటి అధికారులు దాడులు నిర్వహించారు.

రాజస్థాన్ కు చెందిన మార్వాడి హేతారం అనే వ్యక్తి వద్ద నుంచి 2.7 కిలోల ఓపియం మత్తు పదార్థం తో పాటు లక్ష రూపాయల నగదును స్వాధీన పరుచుకున్నా అధికారులు. ఎస్ఓటి అధికారుల వివరాల ప్రకారం... హేతారం అనే వ్యక్తి రాజస్థాన్ నుంచి ఓపియం మత్తుపదార్థాలను తెచ్చి అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో విక్రయిస్తున్న సమాచారంతో, ఎస్ఓటి పోలీస్ అధికారులు అర్ధరాత్రి రహస్య సమాచారంతో దాడులు నిర్వహించారు..అక్రమంగా నిల్వ ఉంచిన 2.7 కిలోల ఓపియం మత్తు పదార్థం స్వాధీనం పరుచుకొని ముగ్గురిని కస్టడీలోకి తీసుకున్నారు. పట్టుబడ్డ వారి వద్ద నుంచి కీలక ఆధారాలు మరియు లక్ష రూపాయల నగదును స్వాధీన పరుచుకున్నారు. మత్తు పదార్థాల సరఫరా వెనుక కీలక సూత్రధారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి, ప్రధాన సూత్రధారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాట్లు, త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.పట్టుబడ్డ మత్తు పదార్థం మార్కెట్ విలువ దాదాపు రూ.14 లక్షల విలువ ఉంటుందని అంచనా వ్యక్తం చేశారు.



# జీవన్ రెడ్డికి పార్టీ లో గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

**పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

జీవన్ రెడ్డికి పార్టీలో తగిన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గా,నాయకుడిగా నా వ్యక్తిగత అభిప్రాయంను ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ కి, పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ కి మీడియా ద్వారా తెలియజేస్తున్నానని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.జీవన్ రెడ్డి కి ఎంపీ, ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయారు..కాంగ్రెస్ పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా,ఎమ్మెల్సీగా పార్టీలోనే ఉన్నాడు..రాజకీయంగా జీవన్ రెడ్డికి ఎన్నో ఆఫర్లు వచ్చినా కాంగ్రెస్ తోనే కలిసి నడిచారు..కష్టకాలంలో పార్టీలో ఉన్న జీవన్ రెడ్డి కి అవమానం జరగకుండా ఇంఛార్జి నటరాజన్, పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ చొరవ చూపాలి..జీవన్ రెడ్డి కి గౌరవం ఇచ్చే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ఇంఛార్జిని ,పీసీసీ ప్రెసిడెంట్ ను కోరుతున్నానని జగ్గారెడ్డి అన్నారు.



# సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసిన సదాశివపేట కాంగ్రెస్ పార్టీ నూతన కౌన్సిలర్స్ బృందం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ని టిజిఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి నేతృత్వంలో శుక్రవారం రోజున మధ్యాహ్నం 3:30 గంటలకు జిల్లా కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా సదాశివపేట పురపాలక సంఘం చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరు మరియు కౌన్సిలర్లు పులిమామిడి మమత, లక్ష్మీ ప్రియ, శాజ్జీ భాయ్, వాజీద్,కుతేజ ఫాతిమ, గౌసియా బేగం, కొత్త గొల్ల లావణ్య, పాతదొడ్డి అనిత, గౌరీదేవి, శంకర్ గౌడ్,దుబాయ్ వాజీద్, పట్లూరి రోజా, గోపిప్రియాంక, ఎరుకల నర్సింలు, బేగరి అరుణ్, ఆకుల నిఖిత కౌన్సిలర్స్ అందరూ కలిసి పుష్పగుచ్చాన్ని అందించి ధన్యవాదములు తెలియజేశారు. గెలిచిన కౌన్సిలర్స్ అందరికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య నూతన కౌన్సిలర్స్ అందరికి అల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామ సభ ద్వారా భూమి రీసర్వే హాజరుకానున్నా జిల్లా జాయింట్ కలెక్టర్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని ముస్తఫా పూర్ గ్రామంలో శనివారం గ్రామసభ ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్(రెవెన్యూ) మాధురి,జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా,రాయికోడ్,మునిపల్లి మండలల మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,మండల రెవెన్యూ అధికారుల సమక్షంలో గ్రామంలోని భూములను రీసర్వే నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు, గ్రామంలోని పట్టాదారులందరు ఈ కార్యక్రమానికి హాజరై తమ భూములను రీసర్వే చేయించుకోవాలని రీసర్వే చేయడం ద్వారా నిర్దిష్ట భూభాగాల సరిహద్దులు నవీకరించడం జరుగుతుందని దీని ద్వారా తప్పులను సరిచేయడం భూ వివాదాలు పరిష్కరించడం,పాత రికార్డుల్లో తప్పొప్పులను సరిచేస్తూ భూమిని మ్యాప్ చేస్తూ ఖచ్చితమైన రికార్డులను నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**మున్సిపాలిటీ కౌన్సిలర్ రేఖా ప్రవీణ్**



**అందోల్ మేజర్ న్యూస్ :**

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అందోల్ –జోగిపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ రేఖా ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 10 వ వార్డులో ఆమె పర్యటించారు. వార్డులో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులు ఆందోళన చేసిన వద్దని, విడుదలవారీగా ఇందిరమ్మ నిర్మాణ నిధులు మంజూరు చేస్తారని ఆమె అన్నారు. వార్డులో ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరు చేస్తామని ఆమె అన్నారు. ఆమె వెంట మోదీని రాజు,ఉన్నారు.

## డీప్ బ్రెయిన్ స్టిములేషన్ చికిత్స కోసం అత్యాదునిక పరికరాలతో యశోద హాస్పిటల్ యూనిట్ సిద్ధం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**




డీప్ బ్రెయిన్ స్టిమ్యూలేషన్ (ఐడీూ) చికిత్స కోసం అత్యాధునిక పరికరాలతో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్ సిద్ధంగా ఉందని యశోద హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ రాజేష్ అలుగు తెలిపారు.సంగారెడ్డి IMA హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్కిన్సన్ వ్యాధి పట్ల జాగ్రత్తలు, వ్యాధి లక్షణాలు మరియు వ్యాప్తి గురించి వివరించారు. పిడిఏంఆర్సి కేసులను విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. చికిత్స అనంతరం కోలుకున్న పార్కిన్సన్ రోగుల వీడియోలను ప్రదర్శిస్తూ, సరైన సమయంలో సరైన వైద్యం తీసుకుంటే మంచి ఫలితాలు సాధ్యమని తెలిపారు.పార్కిన్సన్ వ్యాధి పరిస్థితి, అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సలు గురించి ప్రజల్లో అవగాహన పెంచడం అత్యంత అవసరమన్నారు. మందులు, శస్త్రచికిత్స లేదా ఐడీూ వంటి ఆధునిక చికిత్సా విధానాల ద్వారా తగిన శ్రద్ధ తీసుకుంటే పార్కిన్సన్‌తో బాధపడుతున్న వారు మెరుగైన, సంతృప్తికరమైన జీవితం గడపగలరని డాక్టర్ రాజేష్ అలుగు పేర్కొన్నారు.

# విజయవంతంగా ముగిసిన జాతీయ సదస్సు



**పటాన్ చెరు మేజర్ న్యూస్**

'డిజైన్ ద్వారా నాణ్యత (క్యూబీడీ): ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పన (డీవోఈ)ను సమగ్రపరచడం' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాదులో నిర్వహించిన జాతీయ సదస్సు శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఔషధ ఆవిష్కరణ, సూత్రీకరణ అభివృద్ధి, విశ్లేషణాత్మక శాస్త్రాలు, నాణ్యత హామీ, నియంత్రణ శాస్త్రం వంటి ఔషధ పరిశోధన యొక్క బహుళ దశలలో ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), అధునాతన గణాంక సాధనాల వినియోగాలపై మార్గనిర్దేశనం చేశారు. విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణుల మధ్య అర్థవంతమైన చర్చలు, జ్ఞాన మార్పిడి కోసం ఈ వేదిక తోడ్పడింది.న్యూహీట్ ఫార్మా టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు కీలకోపన్యాసం చేశారు. దీని తరువాత సౌరభ్ గుప్తా, 'క్యూబీడీ: ఫార్మా అభివృద్ధిలో ప్రమాద అంచనా, ప్రయోగాల రూపకల్పన, ఫార్మా అభివృద్ధిలో జీవితచక్ర నిర్వహణ'పై ప్రసంగించారు. 'ఔషధ అభివృద్ధి కోసం క్యూబీడీలో డీవోఈ ఒక ప్రధాన సాధనం' అనే అంశంపై ఏజీఎస్ ఫార్మా కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు డాక్టర్ గౌతమ్ సమంత ఉపన్యసించారు. సదస్సు సారాంశాలతో రూపొందించిన పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఆ తరువాత ఆకర్షణీయమైన గోడ పత్రికల ప్రదర్శనను నిర్వహించారు.సదస్సు నిర్వాహకురాలు డాక్టర్ పూజా మిట్టల్ స్వాగత ప్రసంగం చేయగా, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ సదస్సు లక్ష్యాలను వివరించి, దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ శ్రీకాంత్ గటాడి పాటతో ఆరంభమైన సదస్సు, డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీ వందన సమర్పణతో ముగిసింది. కార్యక్రమాన్ని డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని సమన్వయం చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న వారందరికీ ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఆవిష్కరణ, నాణ్యతతో నడిచే ఔషధ పరిశోధన, పరిశ్రమ-విద్యా సహకారాన్ని ప్రోత్సహించడంలో గీతం నిబద్ధతను ఈ జాతీయ సదస్సు పునరుద్ఘాటించింది.




# విద్యార్థులకు నేల పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన




**కొండాపూర్ మేజర్ న్యూస్**

పిల్లల్లో వ్యవసాయం పర్యావరణంపై చైతన్యం పెంపొందించేందుకు గిర్మాపూర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నేల పరీక్షల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నేల ఆరోగ్యం, పంటల ఉత్పాదకత సమతుల్య ఎరువుల వినియోగంలో నేల పరీక్షల పాత్రను విద్యార్థులకు సులభంగా వివరించారు. నేలలోని పోషకాలు, పీహెచ్ స్థాయి, సేంద్రీయ కార్బన్ వంటి అంశాలను పరీక్షించడం ద్వారా రైతులు సరైన ఎరువులను సరైన మోతాదులో ఉపయోగించుకోవచ్చని తెలిపారు

**నేల పరీక్షల ముఖ్య ప్రయోజనాలు**

పంటలకు అవసరమైన సరైన ఎరువుల మోతాదు తెలుసుకోవచ్చు పంటల దిగుబడి మరియు నాణ్యత పెరుగుతుంది అవసరంలేని ఎరువుల ఖర్చు తగ్గుతుంది నేల సారవంతత దీర్ఘకాలం నిల్వ ఉంటుంది పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుంది కార్యక్రమంలో నేల నమూనాలను ఎలా సేకరించాలి అనే అంశంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని నేల పరీక్షలపై అవగాహన పొందారు.ఈ సందర్భంగా అధికారులు ఆరోగ్యకరమైన నేల ఆరోగ్యకరమైన ఆహారం ఆరోగ్యకరమైన జీవితం అనే సందేశాన్ని అందించారు. విద్యార్థులు ఈ సమాచారాన్ని తమ కుటుంబ సభ్యులు రైతులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ సంగారెడ్డి వెంకటాలక్ష్మి, ఏవో టెక్ ప్రతిభ, ఏవో కొండాపూర్ గణేష్, ప్రిన్సిపల్ సుధాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినీయుల అస్వస్థత

## డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరామ్- డిఈవో విజయ లు విద్యార్థినీయుల అస్వస్థతపై ఆరా

**రేగోడు మేజర్ న్యూస్:**


కేజీబీవీ బాలికల విద్యాలయంలో విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటన రేగోడు కేజీబీవీ బాలికల విద్యాలయంలో శుక్రవారం చోటుచేసుకుంది. పాఠశాలలో 234 మంది విద్యార్థినీయులు భోజనం చేయగా 25 మంది విద్యార్థినీయులు అస్వస్థకు గురికాగా పదిమంది విద్యార్థినియుల పరిస్థితి కొద్దిగా విషమించడంతో పాఠశాల ప్రత్యేక అధికారిని స్వయంప్రభ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ శ్వేత వైద్య సేవలు అందించడంతో విద్యార్థినీలు త్వరితగతిన కోల్కో వడం జరిగింది.విషయం తెలుసుకున్న జిల్లా విద్యా అధికారిని విజయ,జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ లు పాఠశాలను



సందర్శించి విద్యార్థినీయులను అడిగి తెలుసుకొని, వంటగది, పాఠశాల పరిసరాలను పరిశీలించారు.డిఎంహెచ్ఓ మీడియాతో మాట్లాడుతూ విద్యార్థినీయులు ప్రస్తుతం కోల్కో వడం జరిగిందని, ఎసిడిటి ప్రాబ్లం వల్ల ఇలా జరిగిందని డిఎంహెచ్ఓ పేర్కొన్నారు. అల్లాదుర్గం సర్కిల్ సీఐ రేణుక రెడ్డి ,తాహసిల్దార్ దత్త రెడ్డి,ఎంఈఓ గురునాథ్, ఏఎస్సై శంకర్ లు పాఠశాలను సందర్శించి విద్యార్థినీయుల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

# నూతన వస్త్రధారణ శుభకార్యంలో పాల్గొన్న నాయకులు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని మటూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మొగులయ్య-మమత దంపతుల కుమార్తె, కుమారుడి నూతన వస్త్రధారణ శుభకార్యంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ మక్సూద్,పంచాయతీ కార్యదర్శి జావిద్ పాషా,హన్మన్న పటేల్, అంజన్న,రాజు,శివకుమార్ మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

# షైన్ బావర్చి హోటల్ ను పునఃప్రారంభించిన టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**





సంగారెడ్డి లోని న్యూ బస్టాండ్ వద్ద గల షైన్ బావర్చి బిర్యానీ హోటల్ ను టీజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. 15 సంవత్సరాలుగా సంగారెడ్డి ప్రజలకు సుపరిచితమైన షైన్ బావర్చి హోటల్ ను ఆమె పునఃప్రారంబించారు. హోటల్ యజమాని సల్మాన్,మునావర్ మాట్లాడుతూ 15 ఏళ్లుగా మా హోటల్ ని ఆదరించిన కస్టమర్స్ కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాగే ఎప్పటికీ కస్టమర్ల ఆదరాభిమానాలు మాపై ఉండాలని నాణ్యత విషయంలో రాజీ పడమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ షఫీ, కౌన్సిలర్ నవాజ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్**

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని హన్మంత్ రావుపేట్ గ్రామానికి చెందిన లాలు అశోక్ కుమారుడి నూతన గృహప్రవేశం వేడుకల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారికి శాలువులతో సన్మానించిన 8వా వార్డ్ నెంబర్ లాల్ పోచయ్య అశోక్ ఈ కార్యక్రమంలో వారు వెంట నారాయణఖేడ్ కౌన్సిలర్ పవన్ మచ్చుకురి సంగమేష్, అందోల్ నాగభూషణం, లాలు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



# ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ప్రారంభంకానున్న మెడికవర్ హాస్పిటల్

● ప్రారంభానికి ముందే అత్యవసర సేవల్లో పూర్తి సిద్ధత ● ఎయిర్ అంబులెన్స్ భాగస్వామ్యంతో సమగ్ర క్రిటికల్ కేర్ ట్రాన్స్‌ఫర్ నెట్‌వర్క్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆరోగ్య అత్యవసర పరిస్థితులు ఎప్పుడూ ముందుగా తెలియజేయవు. అలాంటి వేళల్లో కుటుంబాలకు అవసరమయ్యేది ఒక్కటే---సమయానికి, సరైన చికిత్సకు చేరుకుంటామన్న నమ్మకం. ఈ నమ్మకాన్ని ముందుగానే కల్పించాలనే ఉద్దేశంతో, హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లో ప్రారంభంకానున్న మెడికవర్ హాస్పిటల్స్ అధికారిక ప్రారంభానికి ముందే అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేసింది. దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో రోగుల అత్యవసర రవాణా మరియు సమన్వయ సేవల కోసం ఎవర్ గ్రీన్ హెల్త్ కేర్ తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. ఆసుపత్రి తలుపులు తెరవకముందే... సేవలు సిద్ధం ఆసుపత్రి ప్రారంభమైన తొలి రోజునుంచే అత్యవసర పరిస్థితులను సమర్థంగా నిర్వహించే పూర్తి వ్యవస్థ సిద్ధంగా ఉండాలనే దృఢ సంకల్పంతో ఈ భాగస్వామ్యం చేపట్టబడింది. **ఈ సహకారంతో అందుబాటులోకి రానున్న సేవలు:** అత్యవసర సందర్భాల్లో ఎయిర్ అంబులెన్స్ సేవలు రాష్ట్రాల మధ్య క్రిటికల్ కేర్ ట్రాన్స్‌ఫర్లు క్లిష్టమైన చికిత్స అవసరమైన సందర్భాల్లో అంతర్జాతీయ రోగుల రవాణా ప్రతి దశలో వైద్యుల పర్యవేక్షణతో, ఆసుపత్రుల మధ్య సమన్వయంతో రోగి చికిత్సలో ఎలాంటి అంతరాయం లేకుండా సేవలు అందేలా ఈ వ్యవస్థ రూపొందించబడింది.

ప్రతి నిమిషం విలువైనదే ప్రమాదాలు, గుండెపోటు, స్ట్రోక్, తీవ్రమైన గాయాలు, అవయవ వైఫల్యం వంటి పరిస్థితుల్లో ప్రతి నిమిషం కీలకం. సరైన సమయంలో సరైన ఆసుపత్రికి రోగిని చేర్చడం చాలా సందర్భాల్లో ప్రాణాలను కాపాడే నిర్ణయంగా మారుతుంది. ఈ అవసరాన్ని గుర్తించి, మెడికవర్ అత్యవసర సేవలను ఆసుపత్రి గోడలకే పరిమితం చేయకుండా---సంఘటన చోటు నుంచే ప్రారంభమయ్యేలా రూపకల్పన చేసింది. ఈ సందర్భంగా డా. నయన్ శ్రీరాముల, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి, మెడికవర్ హాస్పిటల్స్ మాట్లాడుతూ, "అత్యవసర వైద్యం ఆసుపత్రి గుమ్మం వద్ద ప్రారంభం కాదు. సహాయం కోరిన క్షణం నుంచే అది మొదలవుతుంది. సమర్థవంతమైన ఎయిర్ అంబులెన్స్ సేవలు, వేగవంతమైన క్లినికల్ సమన్వయం రోగిని సరైన సమయంలో సరైన చికిత్సకు చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నమ్మకాన్ని నిర్మించే ముందడుగు ఈ భాగస్వామ్యాన్ని మెడికవర్ హాస్పిటల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మహేష్ దేగ్లోర్కర్ ముందుండి సమన్వయం చేశారు. ఆసుపత్రి ప్రారంభానికి ముందే బలమైన అత్యవసర నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ద్వారా, మెడికవర్ కేవలం ఒక ఆసుపత్రిని కాదు---సంపూర్ణమైన, నమ్మదగిన వైద్య సేవల వ్యవస్థను నిర్మిస్తోంది. రోగుల భద్రత, వేగవంతమైన స్పందన, సమర్థ వైద్య సమన్వయం---ఇవే మెడికవర్ తత్వం. ఎందుకంటే అత్యవసర సమయంలో సిద్ధంగా ఉండటమే నిజమైన సంరక్షణ

# మహిళల పెల్విక్ ఆరోగ్యానికి 'సఖి' క్లినిక్ ప్రారంభం

హైదరాబాద్: మేజర్ న్యూస్ ప్రతినిధి: మహిళల పెల్విక్ ఆరోగ్య సమస్యలకు గోప్యతతో కూడిన నిపుణుల వైద్యం అందించేందుకు అపోలో ఆసుపత్రి జూబ్లీహిల్స్ లో 'సఖి' పేరుతో ప్రత్యేక యూరోగైనకాలజీ క్లినిక్‌ను ప్రారంభించారు. అంతర్జాతీయ యూరోగైనకాలజీ దినోత్సవం సందర్భంగా ఈ క్లినిక్‌ను ప్రారంభించినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. మూత్ర,మల నియంత్రణ సమస్యలు,తరచూ మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు, గర్భాశయ భాగం జారిపోవడం (ప్రోలాప్స్),పెల్విక్ నొప్పులు, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఇబ్బందులు వంటి సమస్యలను చాలామంది మహిళలు వయసు ప్రభావం లేదా ప్రసవానంతర సహజ పరిణామంగా భావించి నిర్లక్ష్యం చేస్తున్నారని నిపుణులు తెలిపారు. దీంతో



సమస్యలు తీవ్రమై శారీరకంతో పాటు మానసిక ఒత్తిడికి కూడా దారి తీస్తున్నాయని పేర్కొన్నారు. ఈ 'సఖి' క్లినిక్‌కు సీనియర్ యూరోగైనకాలజిస్టులు డా. నిర్మల పాపల్కర్, డా. శ్రీజ గుర్రాల నేతృత్వం వహిస్తున్నారు. మహిళల గోప్యతకు పూర్తి ప్రాధాన్యం ఇస్తూ, పూర్తిగా మహిళా సిబ్బందితో సేవలు అందించనున్నట్లు తెలిపారు. అవసరమైతే ఫోన్ ద్వారా వైద్య సలహాలు కూడా అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల సీఈఓ తేజస్వి రావు వీరేపల్లి మాట్లాడుతూ, ఇది సామూహిక ప్రచార కార్యక్రమం కాదని, ప్రత్యేక వైద్య సహాయం అవసరమైన మహిళలకు నమ్మకంతో కూడిన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ క్లినిక్‌ను ప్రారంభించామని తెలిపారు. అవగాహనతో పాటు సమగ్ర చికిత్సను ఒకే చోట అందించడమే 'సఖి' ఉద్దేశమన్నారు. మహిళలు మౌనంగా బాధపడకుండా ముందుకు వచ్చి వైద్య సలహా తీసుకుని తమ ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొందాలని ఆసుపత్రి యాజమాన్యం పిలుపునిచ్చింది

# పిఎన్‌బి మెట్‌లైఫ్ కొత్త బ్రాండ్ ఆల్వేజ్ రెడీ ఫర్ లైఫ్

pnb MetLife
LIFE INSURANCE

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశపు ప్రముఖ బీమా సంస్థల్లో ఒకటైన పిఎన్?బి మెట్?లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (పిఎన్?బి మెట్?లైఫ్), తన కొత్త బ్రాండ్ పొజిషనింగ్ 'ఆల్వేజ్ రెడీ ఫర్ లైఫ్' ని ప్రారంభించింది. అంతర్జాతీయ క్రికెట్ సూపర్?స్టార్ స్మృతి మం ధానా ఈ పాలుపం చుకునే ఈ ప్రచార కార్యక్రమం, బీమా ఆవశ్యకత, జీవితంలో ప్రతి దశలోనూ ఆర్థికంగా ప్రణాళికాబద్ధంగా వుండడం అనే అంశాల గురించి అందరూ మాట్లాడుకునేలా చేయడానికి ఉద్దేశించింది. జీవిత బీమాలో భారతదేశం ఇంకా 91 శాతం లోటుని ఎదుర్కొంటూనే వుంది, అంటే కుటుంబాలకి ఆర్థిక రక్షణగా అవసరమైన ప్రతి రూ 100లకి కేవలం రూ 9 మాత్రమే కవర్1 అవుతున్నాయి. అదే సమయంలో, 2036 నాటికి దేశంలో వృద్ధుల జనాభా (60 ఏళ్ళు, అంతకు మించి) 230 మిలియన్లకి చేరుతుందని అంచనా, అంటే మొత్తం జనాభాలో2 అది 15 శాతం అవుతుంది. జీవితం, ఆర్థిక రక్షణల పట్ల పిఎన్?బి మెట్?లైఫ్ సమగ్ర వైఖరిని 'ఆల్వేజ్ రెడీ ఫర్ లైఫ్' ప్రతిఫలిస్తుంది, భారతీయులు వారి ఆర్థిక భవిష్యత్తు పట్ల స్పష్టతని, విశ్వాసాన్ని పెంచుకునేలా ప్రోత్సహిస్తుంది. జీవితంలో కీలకమైన దశలైన – పదవీవిరమణ ప్రణాళిక, పిల్లల చదువు, వివిధ రకాల ఆర్థిక లక్ష్యాలకి దీర్ఘకాలిక పొదుపులపై అది దృష్టిపెడుతుంది.??? సౌరభ్ లోహ్తియా, చీఫ్ మార్కెటింగ్, కమ్యూనికేషన్ ఆఫీసర్, పిఎన్?బి మెట్?లైఫ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత కాలాపు అవకాశాలకి తగినట్టు ఆర్థిక సంసిద్ధతని జాగ్రత్తగా తీర్చిదిద్దుకున్నట్టయితే ప్రత్యేకమైన స్వేచ్ఛా భావన కలుగుతుంది. ఆర్థికంగా సన్నద్ధంగా వున్నట్టయితే ప్రజలు వారికి నిజంగా ముఖ్యమైన వాటిమీద దృష్టిపెట్టుకోవచ్చని ఈ ప్రచార కార్యమం ద్వారా మేం చెప్పదల్చుకున్నాం. "ఆర్థిక ఎదుగుదల, భద్రతలని సాధించవచ్చు – ఆర్థిక ప్రణాళికల్ని సులభతరం చేసుకోడానికి దోహదప డడం, ప్రతి భవిష్యత్తు మైలురాయినీ ఏదోదానికి ఎదురుచూ డాల్సిందిగా మార్చడం ద్వారా పిఎన్?బి మెట్?లైఫ్ భారతీయులకి దన్నుగా నిలవదల్చుకుంది". మిలీయల్స్, ఇంకా పిన్నవయసు బృందాలకి ఈ సందేశాన్ని వ్యాప్తి చేయడంలో సాయపడ్డానికి ఈ ప్రచార కార్యక్రమంలో పిఎన్?బి మెట్?లైఫ్, స్మృతి మంధానాతో భాగస్వామ్యం కూడింది. పిఎన్?బి మెట్?లైఫ్ బ్రాండ్ అంబాసిడర్ అయిన స్మృతి మంధానా ఈ ప్రచారక్రామం గురించి మాట్లాడుతూ "ఒక క్రికెటర్ గా మేం ప్రతి మ్యాచ్ కి ముందు, పిచ్ ని అధ్యనయం చేస్తాం, మా ప్రత్యర్థిని అర్థం చేసుకుంటాం, పరిస్థితిని అంచనా వేసుకుంటాం. జీవితం కూడా అదే విధంగా సాగుతుంది; ప్రతి లక్ష్యం లేదా పరిస్థితికి సిద్ధంగా వుండడం చాలా అవసరం, ఆర్థిక సన్నద్ధత వుండడం ఇందులో కీలకపాత్ర పోషిస్తుంది. మనం పెద్ద కలల్ని సాధించడంలో, కుటుంబాన్ని ప్రారంభించడంలో, ఇల్లు కొనుగోలు చేయడంలో లేదా సౌకర్యవంతమైన పదవీవిరమణ కోసం ప్రణాళిక వేసుకోవడంలో, ఇలా జీవితంలో ప్రతి దశలోనూ బలమైన పునాది నిర్మించుకోడానికి జీవిత బీమా దోహదం చేస్తుంది" అన్నారు. ఆల్వేజ్ రెడీ ఫర్ లైఫ్ కార్యక్రమం టెలివిజన్లోనూ, యూట్యూబ్, మెటా వేదికలమీద, ఓవర్–ది–టాప్ (ఒటిటి), గూగుల్ డిస్?ప్లే ల్లో కనిపించడం తోపాటు, ఎక్కువమంది చూడగలిగే బహిరంగ ప్రాంతాల్లోనూ ప్రదర్శితమవుతుంది.

తల్లి ఆశీర్వాదం తీసుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి. నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినోత్సవం సందర్భంగా ఆయన తన మాతృమూర్తి ఆశీర్వాదం స్వీకరించడంతో హృద్యంగా ఆరంభమైంది. తల్లిగారు ప్రేమతో తలపై చేయి వేసి, "నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో నిలవాలి. ప్రజలందరికీ శ్రేయస్సు కలగాలి," అంటూ భగవంతుని ప్రార్థించారు. అదేవిధంగా వారణాసి పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన ఎమ్మెల్యేను ఈరోజు ఉదయం పలువురు నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తాజా మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ప్రజా ప్రాతినిధ్యాన్ని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధి దిశగా ఆయన కృషి మరింత వేగం అందుకోవాలని ఆకాంక్షించారు.

## హైదర్ నగర్ చెరువు సమస్యపై ఆరోపణలు

'గుర్రపు డెక్క తొలగింపు పేరుతో డ్రామా'



కూకట్ పల్లి మేజర్ న్యూస్: హైదర్ నగర్ చెరువులో విస్తరించిన గుర్రపు డెక్క కారణంగా దోమల పెరుగుదల తీవ్రంగా మారిందని, స్థానికులు అసౌకర్యానికి గురవుతున్నారని బిఆర్‌ఎస్ పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల భయం నెలకొన్న నేపథ్యంలో సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది సిందం శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధి అయిన స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నిర్లక్ష్య వైఖరిని ప్రజల పక్షాన ప్రశ్నించినట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో అంశం వైరల్ కావడంతో ఎమ్మెల్యే హుటాహుటిన చెరువు వద్దకు వచ్చి గుర్రపు డెక్క తొలగింపునకు యంత్రాలు ప్రవేశపెట్టారని అన్నారు. అయితే, యంత్రాలు కేవలం ఒక్కరోజే పనిచేసి వెళ్లిపోయాయని, కనీసం ఐదు శాతం కూడా గుర్రపు డెక్క తొలగింపు జరగలేదని ఆరోపించారు. ఇది ప్రజల దృష్టిని మళ్లించేందుకు చేసిన తాత్కాలిక చర్య మాత్రమేనని విమర్శించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత వంటి కీలక అంశాలపై ఇలాంటి చర్యలు బాధాకరమని ఖండించారు.

## ప్లాస్టిక్ నిషేధం - క్లాత్ బ్యాగ్స్ వినియోగం అవసరం

ఎమ్మెల్సీ భోగ్గవరపు దయానంద్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి తీవ్రమైన హానిని కలిగిస్తోందని, అందువల్ల ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌కు బదులుగా క్లాత్ బ్యాగ్స్ ఉపయోగించాలని ఎమ్మెల్సీ భోగ్గవరపు దయానంద్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం సమాజంలోని ప్రతి వ్యక్తి బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ అన్నెం కోటి రెడ్డి మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం ద్వారా భూమిని, ప్రకృతిని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్లాత్ బ్యాగ్స్‌ను పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్ డా. బి. విజయ్ రంగా,మల్లేశం , దుర్గ భవాని (పత్రిక ప్రతినిధి) తదితరులు పాల్గొన్నారు.

# బీసీల చైతన్యమే నిజమైన రాజకీయ శక్తి

- బీసీలకు రాజ్యాధికారంతోనే న్యాయం జరుగుతుంది
- బీసీలు రాజకీయ అవగాహన పెంపొందించుకోవాలి
- తద్వారాన్ని అగ్రకులాల అధికారాన్ని అడ్డుకోగలం
- నిరంతరం అగ్రకుల పార్టీల ఆగడాలను పరిశీలించాలి
- దాంతో ప్రజల్లో కూడా బీసీలపై నమ్మకం కలుగుతుంది
- బీసీలు అనుచరులుగా కాకుండా రాజకీయ శక్తిగా ఎదగాలి శక్తిగా ఎదగాలి
- మన ఆలోచన సాధన సమితి "మాస్" అధ్యక్షులు కటకం నర్సింగరావు

హైదరాబాద్, మేజర్ న్యూస్: బీసీల చైతన్య నిజమైన రాజకీయ శక్తిని మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు అన్నారు.
నాగోల్‌లోని మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రధాన కార్యాలయంలో శుక్రవారం గంగపుత్ర, యాదవ, వడ్డెర కులాల ప్రతినిధులకు నాయకత్వ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాస్ ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారంతోనే న్యాయం జరుగుతుందని అన్నారు. బీసీలు అనుచరులుగా కాకుండా నాయకులుగా ఎదగాల్సిన సమయం వచ్చిందన్నారు. బీసీలలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, వారిని సమర్థ నాయకులుగా తీర్చిదిద్దడమే మాస్ లక్ష్యమని స్పష్టం చేశారు. బీసీల చైతన్యమే రాజ్యాధికారానికి దారి తీస్తుందని ఆయన పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షులు పూస నరసింహ మాట్లాడుతూ, బీసీల నాయకత్వ లేమి వల్ల ఆధిపత్య కులాలు రాజకీయాలు మరియు వ్యాపారాల్లో ఆధిపత్యం సాధిస్తున్నాయని అన్నారు. బీసీలకు రావలసిన అవకాశాలు, ఫలాలు ఇతరుల చేతికి వెళ్లకుండా ఉండాలంటే విద్య, వైద్య మరియు సామాజిక చైతన్యాన్ని ఆయుధంగా మలుచుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీసీల చైతన్యమే నిజమైన శక్తి, అదే రాజ్యాధికారానికి మార్గమని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల వెంకట్ యాదవ్, నిమ్మల సత్యం, మంగలి పెల్లి శంకర్, పెద్దవూర బ్రహ్మయ్య, భరద్వాజ్, శ్రీకాంత్, మునగాల మురళీకృష్ణ చారి, నర్సింగ్, గుండ్ల ఆంజనేయులుగౌడ్ ,నక్క మహేష్ యాదవ్ ,దేరంగుల కృష్ణ ,జక్కుల బాలరాజ్ యాదవ్, అమృతం మార్కండేయులు, తదితరులు పాల్గొన్నారు.



# పర్వతాధిరోహకుడికి ఎమ్మెల్యే అభినందలు



దుండిగల్ మేజర్ న్యూస్ : పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బౌరంపేట్ కు చెందిన యువకుడు, పర్వతాధిరోహకుడి పల్బునూరి తులసీ రెడ్డి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి ఈ సంవత్సరం ఏప్రిల్ లో చేపట్టనున్న ఎవరెస్ట్ శిఖర అధిరోహణ వివరాలు తెలియజేయగా ఎమ్మెల్యే పల్బునూరి తులసీరెడ్డిని అభినందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యున్నత శిక్షణ పొందుతూ పర్వతాధిరోహణలో ఎన్నో విజయాలు సాధించి, రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి కుత్బుల్లాపూర్ కు మరింత పేరు తేవాలన్నారు. పర్వతాధిరోహణలో మంచి పేరు గడుస్తున్న తులసి రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా పురస్కారం 2026కు ఎంపికైన డా. పట్నాల. సావిత్రి సమాజ సేవలో విశిష్ట కృషి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : వాజ్ పేయి అద్వాని సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య సమర యోధుడు " ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా పురస్కారం 2026" కోసం ప్రముఖ సామాజిక సేవకురాలు, మరియు హ్యూమన్ రైట్స్ కార్యకర్త, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అవార్డుకు ఎంపికైన పట్నాల సావిత్రి సీనియర్ సోషల్ వర్కర్ ,మోటివేషన్ స్పీకర్, సాహితీ కర్త మరియు. భారతీయ సాంస్కృతిక కళా రంగాల కార్యక్రమ నిర్వాహకురాలు. ఇబ్రహీంపట్నం కాన్స్టెన్సీ అబ్దుల్లాపూర్మెట్ మండలం మునగనూరు గ్రామం ఆదర్శ్ నగర్ కాలనీ కి చెందిన పట్నాల సావిత్రి , సేవా కార్యక్రమాలలో విశిష్ట కృషి చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు సమాజానికి స్వచ్ఛందంగా నిస్వార్థంగా అందిస్తూ తన వ్యక్తిగతంగా. తన సొంతంగా పేద ప్రజలకు ఆసరాగా అండగా ఉండి.. ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకొని పూరి గుడిసెల్లో ఉన్న పేద ప్రజలకు అన్నదానం, వస్త్ర దానం ,మరియు కొంత డబ్బును ఇచ్చి ఆదుకుంటున్నారు, ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేని వారికి ఉద్యోగాలకు అర్హులైన వారిని తనకి తెలిసిన కంపెనీస్లో ఉద్యోగ అవకాశాలను ఇవ్వడానికి కృషి చేస్తున్నారు.. మోటివేషన్ ద్వారా ఒక చక్కటి అవేర్నెస్ ప్రోగ్రాం ని కూడా నిర్వహించి వారి జీవితాల్లో దృఢ సంకల్పాన్ని,మనో ధైర్యాన్ని నింపి ఒక కొత్త జీవితానికి మార్గదర్శకంగా నిలబడుతున్నారు నేటి యువత సమాజ నిర్మాణానికి గట్టి పునాదులుగా ఎదగడానికి యువతను చైతన్య పరుస్తున్నారు.. 20 సంవత్సరాల నుంచి సమాజ సేవా కార్యక్రమాలలో ఎన్నో సేవలు అందిస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలో మంచి గుర్తింపును పొందారు. పట్నాల సావిత్రి గారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను గుర్తించి వాజ్ పేయి అద్వాని సేవా సంస్థ వ్యవస్థాపకులు పాలకొలను పీరారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 22 ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా స్వచ్ఛందంగా నిరంతర సమాజంలో సేవలు చేస్తున్నటువంటి వారికి ఆన్లైన్ ద్వారా అవార్డ్స్ అందించడం జరిగింది . అవార్డు అందించినవారు గిద్దలూరు కు చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి .యస్. నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్.

# 27న ధర్నా చౌక్ ఆక్రందన దీక్షకు అందరూ రావాలి

- పోస్టర్ ఆవిష్కరించిన బీసీ నేతలు
- బడ్జెట్లో మేమెంతో మాకంతా ఇవ్వాలి
- 21 బీసీ కార్పొరేషన్ లో కేటాయించిన 44 వేల కోట్లను విడుదల చేయాలి
- బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి 50 వేల కోట్లు కేటాయించాలి
- 12 ఏళ్ల బడ్జెట్లో బీసీలకు చేసిన ఖర్చు 0.8% మాత్రమే
- వచ్చే నెలలో ఉమ్మడి పది జిల్లాల్లో సభలు
- ఎన్టీఆర్ హయాంలోనే బీసీలకు న్యాయం
- ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలను బీసీలకు ఇవ్వాలి
- పార్టీలకు అతీతంగా దీక్షను విజయవంతం చేయాలి
- బీసీ నేతలు బాలరాజు గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత 12 ఏళ్లుగా రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఈనెల 27న ధర్నా చౌక్ లో నిర్వహించే బీసీల ఆక్రందన దీక్షకు పార్టీలకు అతీతంగా హాజరుకావాలని బీసీ పొలిటికల్ ఫ్రంట్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ దేశోద్ధారక భవనంలో బీసీ పొలిటికల్ ఫోరం వైస్ చైర్మన్ దుర్గయ్య గౌడ్ అధ్యక్షతన రెండు సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్, చిరంజీవులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ ఫ్రంట్ కన్వీనర్లు అయిలి వెంకన్న గౌడ్, అంబాల నారాయణ గౌడ్, బైరు శేఖర్ గంగపుత్ర, ఎలికట్టే విజయ్ కుమార్ లతో కలిసి ముఖ్య అతిథులు మాట్లాడారు. ఈ సందర్భంగా బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రూ. 3.05 లక్షల కోట్ల బడ్జెట్‌లో రాష్ట్ర జనాభాలో 61 శాతానికి పైగా ఉన్న బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. బడ్జెట్లో మేమెంతో మాకు అంత ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేసినట్లు తెలిపారు. బీసీలను విద్యా, ఉద్యోగ రాజకీయాలలో అణిచి వేస్తున్నట్లుగా చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు సబ్ ప్లాన్ రూ .50వేల కోట్లతో ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలను బీసీ నేతలకు కేటాయించాలని సూచించారు. వచ్చే నెలలో ఉమ్మడి పది జిల్లాలలో బీసీల సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు. కవిత పెట్టే కొత్త పార్టీ తెలంగాణకు అవసరం లేదని, అధికారంలో ఉన్నప్పుడు బీసీల అన్యాయంపై మాట్లాడని కవితను తాను నమ్మమని అన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మాట్లాడుతూ.. పొలిటికల్ పార్టీలన్నీ మూకుమడిగా బీసీలను అణగదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి రూ. 29 లక్షల కోట్ల బడ్జెట్ వ్యయం కాగా ఇందులో బీసీలకు కేటాయించిన నిధుల్లో ఖర్చు చేసింది కేవలం 0.8% మాత్రమే అన్నారు. బీసీ కార్పొరేషన్లకు రూ .65 వేల కోట్లు కేటాయించి రూ .31 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో కేటాయించింది కేవలం రూ. 2000 కోట్లు మాత్రమేనని అన్నారు. కాంట్రాక్టర్లకు వేలకోట్లు చెల్లిస్తున్న ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలు పదివేల కోట్లు చెల్లించకపోవడం శోచనీయమని అన్నారు. ఈ నెల 27న జరిగే నిరసన దీక్షకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ మేధావులు, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ నేతలు సింగం నాగేష్ గౌడ్, ఎర్రమాద వెంకన్న నేత, నాగభూషణం, బోయ గోపి, కర్నాటి మనోహర్, లింగేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన..గజవాడ లావణ్య,పోచమ్మ నవనీత





**రామయయంపేట,మేజర్ న్యూస్**

రామాయంపేట పట్టణ మున్సిపల్ నూతన చైర్మన్ పదవి బాధ్యతలను గజవాడ లావణ్య శుక్రవారం చేపట్టారు. ఆమెతోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ బాధ్యతలను పోచమల నవనీత స్వీకరించారు. కార్యాలయ హాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మీదట వీరితో పాటు ఇతర పాలకవర్గ సభ్యులు కూడా తమ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ లావణ్య మాట్లాడుతూ ఇకపై మున్సిపల్ అభివృద్ధి పనుల పైనే దృష్టి సారిస్తామన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సహకారంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని రామాయంపేట ప్రజలకు భరోసా ఇచ్చారు. పట్టణ రూపు రేఖలు మార్చటమే లక్ష్యంగా తమ పనితనం ఉంటుందని చైర్మన లావణ్య స్పష్టం చేశారు. రామయంపేట పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని.. అంచలంచలుగా వాటి ని తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గజవాడ నాగరాజు రంజిత్ సందీప్ రవి ప్రవీణ్ శంకరగౌడ్ శ్యామల చరిత మాధవి స్వప్నతో పాటు పలువురు పాల్గొన్నారు

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన..మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మున్సిపల్ చైర్మన్.లావణ్య నాగరాజు





**రామాయంపేట,మేజర్ న్యూస్)**

రామాయంపేట మున్సిపల్ లోని ముంపు ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మున్సిపల్ చైర్మన్ లావణ్య లు శుక్రవారం పర్యటించారు. ఎన్నికలు ఇచ్చిన హామీల్లో భాగంగా 10,11 వార్డుల్లో మురికి కాలువలు కొత్తగా నిర్మించి బస్తీ వాసుల శాశ్వత సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. చిన్నపాటి వర్షం వస్తేనే ఇక్కడ ఇళ్లల్లోకి నీళ్లు చేరుతాయి. అయితే ఇటీవలి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాలనీవాసులు ఈ విషయాన్ని వారి దృష్టికి తెచ్చారు. చైర్మన్ లావణ్య శనివారం పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే హనుమంతరావుతో కలిసి ఈ ప్రాంతాలు తిరిగారు. త్వరలోనే ఈ పనుల కోసం నిధులు కేటాయిస్తామని హనుమంతరావు ప్రకటించారు. వారి వెంట వైస్ చైర్మన్ నవనీత,పాలకవర్గ సభ్యులు,కాంగ్రెస్ కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, రంజిత్ సందీప్ శ్యామల పర్సనల్ సెక్రటరీ రాజకిషన్ సరాఫ్ యాదగిరి మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రమేష్ రెడ్డి,దేమే యాదగిరి,చింతల స్వామి లు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు అంతరాయం:

## - విద్యుత్ శాఖ ఏఈ మైముద్ అలీ

**కొల్చారంమేజర్ న్యూస్......**



కొల్చారం మండలంలోని అంసాన్ పల్లి 33/11 కె.వి ఫీడర్ మెయింటెనెన్స్ పనులు ఉండడం వలన నేడు ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 1:00 గంట వరకు 33/11 సబ్ స్టేషన్ అంసాన్ పల్లి పరిధి గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఏఈ మహమూద్ అలీ తెలిపారు. రైతులు మరియు గ్రామ ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ తెలిపారు.

# ఉపాధి పనులను పరిశీలించిన సర్పంచ్..

**మేజర్ న్యూస్..**

వేసవి కాలం సమీపిస్తున్న వేల ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ అడిగి తెలుసుకున్నారు. దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామం లో కూలీలు చేస్తున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు బిల్లులు సకాలంలో పడుతున్నాయ అని అడిగారు.వేసవి కాలంలో పని ప్రదేశంలో నీటి సౌకర్యం కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ అంతయ్యకు సూచించారు. ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉంచాలని ప్రతి ఒక్కరు లేబర్ కార్డు అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ వార్డ్ నెంబర్లు రమేష్ రెడ్డి కనకయ్య ముదిరాజ్ సంఘము అధ్యక్షులు జోరభోంతలా ప్రభాకర్ కడతాల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని షౌకత్ పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సునీత బాబు,ల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కట్టించాలని కృత్యనిత్యంతో పని చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్యామల,వార్డు సభ్యులు లాల్య నాయక్,నరేష్ నాయక్,సూర్య నాయక్, రాజు, నాగరాజు, బాల్ రెడ్డీ, బిక్షపతి,భాస్కర్ సత్యవ్వ, మంజుల,భాగ్యవ్వ, మమత, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేటమండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన బ్యాగరి పోచయ్య,చాకలి నారాయణ, ఇద్దరు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,లదృష్టికి తీసుకెళ్లగా దయ హృదయంతో స్పందించి వెంటనే మృతుల దహన సంస్కారాల కొరకు కాంగ్రెస్ నాయకులకు చేతుల మీదుగా మృతుల కుటుంబాలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చింతల స్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భాస్కర్ గౌడ్,ఉపాధ్యక్షులు రంగ శేఖర్,రావిపల్లి మహేందర్ రెడ్డి, బ్యాగరి రాజేష్,రంగనర్సింలు,రంగ కృష్ణ,బాసమహేష్,ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో గురువారం పోచమ్మల కులానికి చెందిన గంగారపు రాములు (53) శుక్రవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మృతుని దహన సంస్కరాలకై 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చలిమేటి నాగరాజు, మాజీ సర్పంచ్ విజయ్, లచ్చపేట రాములు గౌడ్, పన్యాల వెంకటరెడ్డి, దుబాసి సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

